సోషల్ మీడియా వదంతులతో దారుణాలు

● దొంగలుగా భావించి ఇద్దరిని చితకబాదిన గ్రామస్థులు

● ఒకరి మృతి ● చేంగల్‌లో ఉద్రిక్తత

నిజామాబాద్ బ్యూరో, ప్రభన్యూస్ : సోషల్ మీడియాలో అసత్య ప్రచారం అనర్థాలకు దారి తీసింది. అలాంటి అసత్య ప్రచారంతో నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మండలం చేంగల్ గ్రామంలో ఓ నిండు ప్రాణం బలైంది. పేద కుటుంబం బజారు పాలైంది. దొంగలుగా భావించి విపరీతంగా చితకబాదడంతో ఒకరు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మరొకరు చికిత్స పొందుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మరణించారు. గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇటీవల బీహార్ నుంచి దొంగల ముఠా వచ్చిందని ప్రచారం జరిగింది. చిన్న పిల్లలను ఎత్తుకెళ్లే ముఠా కూడా సంచరిస్తోందని, పోరుగు గ్రామంలో బీభత్సం సృష్టించారని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. మంగళవారం భీంగల్ మండలం చేంగల్ గ్రామ శివారులోని మామిడితోటలో ఇద్దరు వ్యక్తులు మామిడికాయలు దొంగతనం చేస్తున్నట్లు గ్రామస్థులకు సమాచారం అందింది. ఆ ఇద్దరిని దొంగలుగా అనుమానించినగ్రామస్థులు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా చితకబాదారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. వివరాలు సేకరించిన పోలీసులకు దొంగతనం చేసింది బీహార్‌కు చెందిన వారుకాదని జక్రాన్‌పల్లి మండలం చింతలూరు తాండకు చెందిన మాలావత్ దేవ్యానాయక్, భీంగల్ మండలం మూడుగుడిసెల తాండకు చెందిన దేగావత్ లాలుగా గుర్తించారు. గ్రామస్థుల చేతిలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మాలావత్ దేవ్యానాయక్ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో బుధవారం మృతి చెందారు. మరో వ్యక్తి దేవ్యానాయక్ ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు.

చేంగల్‌లో పోలీసు బలగాలు (ఇన్‌సెట్‌లో దేవ్యానాయక్)

చేంగల్‌లో భారీ బందోబస్తు

మాలావత్ దేవ్యానాయక్ మృతి చెందడంతో జక్రాన్‌పల్లి మండలం చింతలూరు తాండకు చెందిన గిరిజనులంతా చేంగల్‌లోని మామిడితోట యజమాని ఇంటికి భారీ సంఖ్యలో చేరుకున్నారు. ట్రాక్టర్లలో కట్టెలు తీసుకువచ్చి శవాన్ని గ్రామం నడిబొడ్డులోనే దహనం చేస్తామని బీష్మించుకుని కూర్చున్నారు. హైదరాబాద్ నుంచి మృతదేహం రాగానే గ్రామంలో ఊరేగింపు చేసి అక్కడే దహనం చేస్తామని హెచ్చరించారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇతర గ్రామాల నుంచి కూడా జనం భారీ ఎత్తున తరలిరావడంతో ఆర్మూర్ ఏసీపీ శివకుమార్ పరిస్థితిని ఉన్నతాధికారులకు అందించారు. వెంటనే నిజామాబాద్ అడిషనల్ సీపీ శ్రీధర్‌రెడ్డితో పాటు నిజామాబాద్, బోధన్ ఏసీపీలు సుదర్శన్, రఘులతో పాటు భారీగా పోలీసు బలగాలను రంగంలోకి దింపారు. దీంతో చితకబాదిన వారంతా గ్రామం విడిచి పరారీ అయ్యారు. అయినప్పటికీ బాధిత కుటుంబం తరపున తరలివచ్చిన గిరిజనులు ఆందోళనకు సిద్ధపడ్డారు. చివరకు జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి వినోద్‌కుమార్ చేంగల్‌కు చేరుకున్నారు. జాయింట్ కలెక్టర్ రవీందర్‌రెడ్డితో మాట్లాడి బాధిత కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతుని కుటుంబానికి రూ.8.50 లక్షలు ఎక్స్‌గ్రేషియాతో పాటు 5 ఎకరాల స్థలం, డబుల్ బెడ్‌రూం ఇల్లు, కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు.

గ్రామస్థుల దాడిలో యువకుడి మృతి

బీబీనగర్, మే 23 (ప్రభన్యూస్): బీహార్ నుంచి మన ప్రాంతంలోకి దొంగలు వచ్చారనే ఫేక్ మెసేజ్‌ల వల్ల అభం శుభం తెలియని యువకుడి నిండు ప్రాణం బలి. ఘట్కేసర్ మండలంలోని కొర్రెముల గ్రామానికి చెందిన నిమ్మల బాలకృష్ణ (30) మంగళవారం సాయంత్రం మండలంలోని జీయపల్లి గ్రామంలో బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అడ్డగించారు. నువ్వు దొంగవు అంటూ విచక్షణ రహితంగా కొట్టారు. దొంగను కాదని అతను ఎంత చెప్పినా వినకుండా కర్రలతో కొట్టుకుంటూ గ్రామ పంచాయతీ వద్దకు ఈడ్చుకొచ్చారు. అనంతరం గ్రామ పెద్దలు కొందరు అక్కడికి చేరుకొని అతని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అతడు దొంగ కాదని తేలగా గ్రామంలో గల వారి బంధువులకు సమాచారం ఇచ్చి అతన్ని వదిలివేసి వెళ్లిపోయారు. కొర్రెముల గ్రామంలో గల అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేయగా జీయపల్లికి చేరుకోని అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగా దెబ్బలు తట్టుకోలేక ఆ యువకుడు మార్గమధ్యమంలో చనిపోయాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా డీసీపీ రామచంద్రారెడ్డి, ఏసీపీ జితేందర్‌రెడ్డిలు సంఘటన స్థలానికిచేరుకొని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొర్రెముల గ్రామస్థులకు నచ్చజెప్పారు. దారుణానికి పాల్పడిన వారందరిని శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో కొర్రెముల ప్రజలు వెనక్కి తగ్గారు. డీసీపీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వాట్సాప్ మెసేజ్‌లను ప్రజలు నమ్మొద్దని,ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎలాంటి దాడులకు పాల్పడవద్దన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

18న హైదరాబాద్‌లో వర్క్‌షాప్

● టర్మరిక్‌సెల్ ఏర్పాటుపై విస్తృత చర్చ

● ఫలిస్తున్న ఎంపీ కవిత ప్రయత్నాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పసుపురైతులను ఆదుకునేందుకు నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషి కార్యరూపం దాల్చుతోంది. జూన్ 18న హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం, స్పైసెస్ బోర్డులు సంయుక్తంగా ఎంపి కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిసి వర్క్‌షాప్‌పై చర్చించారు. పసుపు సాగులో మెళకువలు, పంట నిల్వ మార్కెటింగ్ సౌకర్యాలు, ఎగుమతి అంశాలపై వర్క్‌షాప్‌లో చర్చిస్తారు. బాల్కొండ నియో జకవర్గంలోని వేల్పూరు పడగల్‌లో ఏర్పాటు అవుతున్న స్పైస్ పార్క్‌లో ప్రత్యేక టర్మరిక్‌సెల్ ఏర్పాటుతో పాటు పార్క్‌లో మౌళిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టిపెట్టనుంది.

భారత ప్రభుత్వము
సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
సామాజిక న్యాయ మరియు సాధికారత శాఖ

మద్యపానం మరియు మాధకద్రవ్యాల దుర్వినియోగ నియంత్రణ, 2018 రంగంలో ప్రతిభావంతమైన సేవల కొరకు జాతీయ పురస్కారాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.

వివిధ వార్తాపత్రికలలో ప్రచురించబడిన తేది: 09-11-2017 మరియు 20-12-2017 ఇంతకుముందు ప్రకటనలకు కొనసాగింపుగా ఈ కేటగిరి క్రింద ప్రతిస్పందన లేని దృష్ట్యా **మద్యపానం మరియు మాధకద్రవ్యాల దుర్వినియోగం యొక్క నియంత్రణ కొరకు పనిచేయుచున్న ఉత్తమ పంచాయతీరాజ్ లేదా మున్సిపల్ సంస్థ యొక్క కేటగిరి క్రింద** మద్యపానం మరియు మాధకద్రవ్యాల దుర్వినియోగం యొక్క నియంత్రణ రంగంలో ప్రతిభావంతమైన సేవల కొరకు జాతీయ పురస్కారాల కొరకు తిరిగి **దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.**

దరఖాస్తులు సిఫారసు మరియు అన్నివిధాలుగా పూర్తిచేసిన తప్పనిసరిగా జాయింట్ సెక్రటరీ (ఎస్‌డి), సామాజిక న్యాయ మరియు సాధికారత శాఖ, రూం నెం. 616, 'ఎ' వింగ్, శాస్త్రి భవన్, కొత్త ఢిల్లీ- 110001 వారికి **31-05-2018లోగా** చేరవలెను.

ఈ జాతీయ పురస్కారాలు మాధక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా 26 జూన్ 2018న ఇవ్వబడతాయి.

చివరి తేది తర్వాత మరియు /లేదా నిర్దేశిత అథారిటీ /వ్యక్తులచే సిఫారసు చేయబడని దరఖాస్తులు అనుమతించబడవు. వివరాల కొరకు దయచేసి మా వెబ్‌సైట్ www.socialjustice.nic.in దర్శించవచ్చును.

davp 38101/11/0021/1819

ఏసీబీకి చిక్కిన మేడ్చల్ డీఎంహెచ్‌వో

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రైవేట్ వైద్యశాలకు చెందిన వ్యక్తి నుంచి లంచం తీసుకుంటూ మేడ్చల్ జిల్లా డీఎంహెచ్‌వో ఎసిబికి చిక్కారు. డీఎంహెచ్‌వో ఎస్.దస్యానాయక్ కొద్ది రోజుల క్రితం మేడిపల్లిలోని కాకతీయ వైద్యశాలను 15 వ తేదీన పరిశీలించాడు. వైద్యశాలలో అవకతవకలున్నాయంటూ కొన్ని ఫైళ్ళను సీజ్ చేశాడు. దీంతో వైద్యశాల జనరల్ మేనేజర్ ఎస్.ఎస్. శ్రీనివాస్ డిఎంహెచ్‌వోను సంప్రదించగా రూ. 5 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో అంతగా ఇచ్చుకోలేమని ఆస్పత్రి సిబ్బంది వేడుకోవడంతో చివరకు లక్షన్నర ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అడిగిన మొత్తం డబ్బులను ఆస్పత్రి యాజమాన్యం ఇచ్చింది.అయినప్పటికీ క్లియరెన్స్ ఇవ్వకపోగా మరో రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో చేసేది లేక శ్రీనివాస్ ఎసిబిని ఆశ్రయించగా వారిచ్చిన సలహా మేరకు డిఎంహెచ్‌వోను సంప్రదించి రూ. 50 వేలు ఇచ్చేందుకు సిద్ధమని చెప్పాడు. దీంతో దస్యానాయక్ తన వద్ద పని చేసే ప్రైవేట్ వ్యక్తి రాచకొండ రామ్మోహన్ ద్వారా డబ్బులు తీసుకుంటుండగా దాడి చేసి పట్టుకున్నారు. ఈ మేరకు డిఎంహెచ్‌వోతో పాటు ప్రైవేట్ వ్యక్తిపై కేసును నమోదు చేశారు.

దొంగ అనుకొని చితకబాదేశారు

నిజామాబాద్, ఆంధ్రప్రభ : నిజామాబాద్ జిల్లా బోధన్ తట్టుకోట్ కాలనీలో దారుణం చోటు చేసుకుంది. దొంగ అనే అనుమానంతో ఓ మూగ వ్యక్తిని స్తంభానికి కట్టేసి కాలనీవాసులు చితకబాదారు. సోషల్‌మీడియాలో వదంతులే కారణమని అంటున్నారు. కాగా, సంఘటనాస్థలానికి సకాలంలో పోలీసులు చేరుకుని క్షతగాత్రుడ్ని ఆసుపత్రికి తరలించిన పోలీసులు.

కిడ్నాప్ గ్యాంగ్‌లు వట్టిమాటే

● అనుమానం వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి

● చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దు : డీజీపీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ రాష్ట్రంలో కిడ్నాప్ గ్యాంగులు సంచరిస్తున్నాయంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా రాష్ట్రంలో కిడ్నాప్ గ్యాంగ్‌లు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోందని, తమ వ్యక్తిగత భావాలతో కొందరు ఇలాంటి వదంతులను వ్యాప్తి చేస్తున్నట్లు తెలుస్తోందని, ఇలాంటి వదంతులను పోస్ట్ చేసిన వారితో పాటుగా వాటిని ఫేస్‌బుక్, వాట్సాప్ తదితరాలలో ఫార్వర్డ్ చేయడం శిక్షార్హమేనని అన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్‌ల నియంత్రణ సాధ్యం కాదని చెబుతూనే ఇలాంటి తప్పుడు ప్రచారాలతో పోస్టులు చేసినా వాటిని ఫార్వర్డ్ చేసినా ఆ ఇద్దరిపై చర్యలుంటాయని డీజీపీ మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో ఏ గ్యాంగ్‌లు సంచరించడం లేదని ఆయన తేల్చి చెప్పారు. అయితే, వదంతుల వ్యాప్తిలో ప్రజల్లో భయాందోళనలు సహజంగానే రేకెత్తుతున్నాయన్నారు. ఒక వేళ తమ తమ గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లయితే స్థానిక పోలీసులకుగాని, డయల్ 100గాని ఫోన్ చేయాలని సూచించారు. ఈ విషయంపై ఇప్పటికే తొమ్మిది కమిషనరేట్లను, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో పోలీసు సిబ్బందిని అలర్ట్‌చేశామన్నారు.

అంతేకాదు, జిల్లాలవారీగా సోషల్ మీడియాలో వచ్చేవన్నీ వదంతులేనన్న విషయాన్ని జిల్లాల ఎస్పీలు సైతం మీడియాక ు విశదీకరిస్తున్నారు.సీసీటీవీకెమెరాలనిఘూ కొనసాగుతోం దని, ఎక్కడికక్కడ పరిస్థితిని అంచనావే స్తున్నామ ని ప్రజల సహకారాన్ని క ూడా తీసుకుంటు న్నామ ని అన్నారు. 24 గంటలు పోలీసు సిబ్బంది అందుబా టులో ఉంటారని, ఆయా గ్రామాలలో ఎవరిపైనైనా అనుమాన ాస్పదంగా ఎవరిపైనైనా అనుమాన ాస్పదంగా ఎవరిపైనైనా అనుమాన ాస్పదంగా